www.aksharamtelugudaily.com
సుఫల
అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
మంగళవారం, 12 డిసెంబర్ 2023 పేజీలు : 10

## ప్రభుత్వ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రభుత్వ సిబ్బంది సమయపాలన పాటించాలి
- ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేలా చర్యలు
- ప్రతి బుధవారం జిల్లా అధికారులు విద్యాసంస్థల్లో భోజనం నాణ్యతను పరిశీలించి నివేదిక సమర్పించాలి
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



వివరాలు 2లో

# అట్టహాసంగా ఎమ్మెల్యే కూనంనేని విజయోత్సవ ర్యాలీ

- ఎమ్మెల్యే కూనంనేని విజయోత్సవ ర్యాలీకి బ్రహ్మరథం పలికిన నియోజకవర్గ ప్రజలు
- భారీ మెజార్టీతో ఎమ్మెల్యే గా గెలిపించిన కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు
- ఉమ్మడి జిల్లాలో మూడు మంత్రి పదవులు రావడానికి కారణం జిల్లా ప్రజలు వారికి మా కృతజ్ఞతలు
- కొత్తగూడెం యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తా
- కొత్తగూడెంలో నిలిచిపోయిన అభివృద్ధిని ఉరుకులు పెట్టిస్తా
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు గెలుపునకు భారీ మెజార్టీ అందించిన కొత్తగూడెం ప్రజలకు కూనంనేని ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్, టిడిపి ,టిజెఎస్ సీపీఐ మిత్రపక్షాల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం డేగల మడుగు నుండి ప్రారంభమైన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజయోత్సవ ర్యాలీ అట్టహాసంగా కొనసాగింది. డేగల మడుగు నుండి ప్రారంభమైన విజయోత్సవ ర్యాలీ విద్యానగర్ కాలనీ ,పోస్టాఫీస్ సెంటర్ మీదుగా సూపర్ బజార్ రైల్వే స్టేషన్ అక్కడి నుండి లక్ష్మీదేవిపల్లి ,అక్కడి నుండి పాల్వంచ పెద్దమ్మ గుడి వరకు కొనసాగుతుంది. పోస్టాఫీస్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీగా వచ్చిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ను యువత పెద్దఎత్తున గజమాలతో సత్కరించి నినాధాలు చేశారు. అనంతరం ముస్లింలు పెద్దఎత్తున పాల్గొని కూనంనేని సాంబశివరావు ను ఘనంగా సన్మానించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/
కొత్తగూడెం/అక్షరం టౌన్ న్యూస్



## 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

పెద్దపల్లి, ప్రతినిధి/అక్షరం న్యూస్: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి చోటు కల్పిస్తూ ఓటరు జాబితా పకడ్బందిగా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు ధృవీకరణ, ఓటరు జాబితా తయారీ వంటి పలు అంశాలపై ఆయన సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ,లి ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ 2024 కు ముందు పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండ పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని,

మిగతా2 లో..

## రూ.1.21 కోట్ల గంజాయి పట్టివేత



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /అక్షరం న్యూస్ : ఏఎస్పి పారితోష్ పంకజ్, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు, ఫారెస్ట్ చెక్ పోస్ట్ , భద్రాచలం వద్ద విజయ లక్ష్మి ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా హర్యానా కు చెందిన మున్శిరం, బగత, మరియు గోవింద్ లు డబ్బులు జల్సా లకు అతిగా ఖర్చు చేసుకొని, సరిపోకపోవడం వల్ల గంజాయి వ్యాపారం చేయాలని ఆలోచన వచ్చి, వీరు బల్వాన్ అనే వ్యక్తి ప్రోద్బలం తో ఒక ఆటో ని కొనుగోలు చేసి దేవుని ప్రచార రథం ల తయారు చేసి భక్తుల వేషం ధరించి ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల లోనీ కలిమెల పరిసర ప్రాంతాలలో బుజ్జి అనే వ్యక్తీ వద్ద గంజాయి కొనుగోలు చేసి హర్యానాలో చిన్న చిన్న ప్యాకెట్లు

మిగతా2 లో..




- ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు సక్రమంగా వేతనాలు ఇవ్వని కాంట్రాక్టర్
- కలెక్టర్‌కు డిఎంఅండ్‌హెచ్‌ఓలకు ఫిర్యాదు చేయనున్న కాంట్రాక్ట్ కార్మికులు
- అసలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్ ఎవరు రెండు ఏజెన్సీలు పనిచేయడంతో అయోమయానికి గురవుతున్న కార్మికులు
- దీనిపై విచారణ జరిపించండి
- ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి బినామీ అవతారం

## ఔట్ సోర్సింగ్ కార్మికుల ఈఎస్ఐ పిఎఫ్ ఎగ్గొడుతున్న బినామీ కాంట్రాక్టర్

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ అక్షరం న్యూస్: పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఔట్సోర్సింగ్ కాంట్రాక్టర్ల బాగోతం అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వ హాస్పిటల్ లో ఔట్సోర్సింగ్ కార్మికులను నియమింప చేసుకొని 9 సంవత్సరాలుగా వెంకట సాయి వెల్ఫేర్ అసోసియేషన్ ఫర్మ్ రిజిస్టర్ పేరు మీద భక్కి కిషన్ కు అప్పటి ఎమ్మెల్యేలుగా కొనసాగిన సోమారపు సత్యనారాయణ కోరుకంటి చందర్లు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్గా కొనసాగిన క్రమంలో కిషన్ కు ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఒప్పందం చేశారు దాదాపు 20 మంది ధోబి ఇతర విభాగాలలో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారు తొమ్మిది సంవత్సరాల తర్వాత ప్రభుత్వాసుపత్రిలో

మిగతా2 లో..

# అట్టహాసంగా ఎమ్మెల్యే కూనంనేని విజయోత్సవ ర్యాలీ






ఈసందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్, సీపీఐ ,టీడీపీ ,టిజెఎస్ మిత్రపక్ష పార్టీల కృషి వల్ల ఉమ్మడి జిల్లాకు మూడు మంత్రి పదవులు దక్కాయని , అందులో ముఖ్య పదవులు లైన డిప్యూటీ సీఎం గా భట్టివిక్రమార్క ,మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావులను తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెం యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తానని ,నిలిచి పోయిన బై పాస్ రోడ్ పనులను పట్టాలెక్కించి పూర్తి చేస్తానన్నారు. అలాగే విద్యార్థులకు అత్యున్నత విద్యను అందించేందుకు మైనింగ్ కాలేజీని సందర్శించి అక్కడ కావాల్సిన ఏర్పాట్లు చేస్తానన్నారు. అలాగే కొత్తగూడెం అభివృద్ధి కోసం ప్రజలు నన్ను నమ్మి భారీ మెజారిటీతో గెలిపించినందుకు వారి ఆశలను వమ్ముచేయనని ,కొత్తగూడెం ను నవ కొత్తగూడెం గా తీర్చిదిద్దుతామని ,కొత్తగూడెం అభివృద్ధి ని చూసి ఇతర జిల్లాలు ఆశర్య పడేలా అభివృద్ధి సాధిస్తామని అన్నారు. గత 45 ఏళ్ల నుండి ఈ ప్రాంత ప్రజలు నాపై చూపుతున్న ప్రేమ ఎనలేనిదని అన్నారు. ప్రతి పేదవాడి అవసరాలను వారి స్థితిగతులను అనుక్షణం తెలుసు కుంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటూ ప్రభుత్వము నుండి అందవలసిన పథకాలను అందే వరకు వారి పక్షాన నిలబడి కొట్లాడతానన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో అభిమానులు మీద కుల సంఘాల నాయకులు వ్యాపార వర్గాలు రాజకీయ నాయకులు కూనమనేని కి నీరాజనాలు పట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అ-యోధ్య, కాంగ్రెస్ వు, డాక్టర్ శంకర్ నాయక్, నాగ సీతారాములు, తోటా దేవి ప్రసన్న, దాంతోటి పౌల్, సిపిఎం నాయకులు కాసాణి ఐలయ్య, వీర్ల రమేష్, నల్లగోపు పుల్లయ్య, సిపిఐ నాయకులు బందెల నర్సయ్య, ముత్యాల విశ్వనాథం, దుర్గారాశి వెంకన్న, సలిగంటి శ్రీనివాస్, భూక్య దస్రు, వాసిరెడ్డి మురళి, వి. పూర్ణచందర్ రావు, ఏ. సాయిబాబు, కె. జమలయ్య, వీరస్వామి, మల్లికార్జున్ రావు, కె. రత్నకుమారి, ధనలక్ష్మి, లక్ష్మీపతి, రాహుల్, భూక్య శీను, మునిగడప వెంకన్న, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు

ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు, ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా జాబితా, అడ్రస్ ను, పోలింగ్ కేంద్రాల జి.ఐ.ఎస్. ద్వారా క్యాప్చరింగ్, ప్రత్యామ్నాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జాబితా చేపట్టిన సమాచారాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. జనవరి 6, 2024న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేసి, జనవరి 22, 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండి నూతనంగా ఓటు హక్కు పొందుతున్న వారి జాబితా ప్రత్యేకంగా రూపొందించాలని, అదే సమయంలో వివిధ వయసులో గల వారి జాబితాను ప్రత్యేకంగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా రూపకల్పన కీలకపాత్ర పోషిస్తుందని అర్హులైన వారందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి రాబోయే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ కోసం రెండు సెంటర్ ఏర్పాటు ప్రతిపాదనలపై వివరణ కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించి తుది నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ కు సీఈఓ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ కార్మికుల ఈఎస్ఐ పిఎఫ్ ఎగ్గొడుతున్న బినామీ కాంట్రాక్టర్

(మొదటి పేజీ తరువాయి)




ఫార్మసిస్ట్ గా పని చేసిన ఓ ప్రభుత్వ ఉద్యోగి కిషన్ కాంట్రాక్ట్ రిజిస్ట్రేషన్తో ఒప్పందం కుదుర్చుకొని ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు నిర్వహిస్తూ ఏజెన్సీ ద్వారా వచ్చే కమిషన్ కాంట్రాక్టర్ కిషన్ కు ఇవ్వకుండా వారికి ఈఎస్ఐ పిఎఫ్ ఎగ్గొడుతూ కాంట్రాక్టు కార్మికులకు చెల్లించే వేతనాల్లో సైతం కమిషన్లకు కక్కుర్తి పడి వాళ్ల విధులకు హాజరైన కానట్టుగా పేమెంట్లు తగ్గించే ఇస్తూ మోసాలకు పాల్పడుతున్న వైనం వెలుగులోకి వచ్చింది ఈ విషయమై సదరు ప్రభుత్వ ఉద్యోగిగా లు మాజీ మంత్రి దగ్గర డిప్యూటేషన్ పై ఉద్యోగంలో కొనసాగిన సురేష్ ను అక్షరం వివరణ కోరగా తనకు హాస్పిటల్ కాంటాక్ట్ తో సంబంధం లేదని తన కొడుకు కాంట్రాక్టు చేస్తున్నాడని ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికుల గురించి అసలైన కాంట్రాక్టర్ కిషన్ కుమార్ చూసుకుంటున్నాడని అతన్ని అడగండి అని తనకు సంబంధం లేదని వివరణ ఇచ్చారు ఈ విషయమై హాస్పిటల్లో ఔట్సోర్సింగ్ సూపర్వైజర్ గా కొనసాగుతున్న శివకుమార్ సురేష్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టర్ అని కిషన్ కు సంబంధం లేదని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ కు తేల్చి చెప్పినట్టు చెప్పారని దాంతో బినామీ కాంట్రాక్టర్కు బిల్లులు చెల్లిస్తూ కాంట్రాక్టు ఒప్పందం చేసుకున్న కిషన్ కు ఏజెన్సీ ద్వారా వచ్చే బిల్లులో కమిషన్ చెల్లించకుండా జిఎస్టి ఈఎస్ఐ పిఎఫ్ ఐటీ పేరు మీద పెన్నాల్టీలు పడ్డాయని అతనికి కమిషన్ చెల్లించకుండా పెనాల్టీలు కట్టాలని సదరు ప్రభుత్వ ఉద్యోగి శివకుమార్ కిషన్కు చెప్పడంతో కంగు తిన్నాడు ఈ విషయమై కిషన్ పలువురు కాంట్రాక్ట్ కార్మికులు మెడికల్ సూపర్డెంట్ కలెక్టర్ డీఎం అండ్ హెచ్ ఓ లకు గతంలో ఫిర్యాదు చేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో ధోబిలో పనిచేస్తున్న భాగ్య అనే మహిళకు మూడు నెలలుగా సదరు ప్రభుత్వ ఉద్యోగిగా వ్యవహరిస్తున్న అతని కుమారుడు వేతనాలు చెల్లించలేదని ప్రభుత్వాసుపత్రిలో ఒకే కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికుల వేతనాలను చెల్లించే ఏజెన్సీ ద్వారా కమిషన్ పొందుతూ ఈఎస్ఐపిఎఫ్ జమ చేస్తూ ఉండాల్సి ఉండగా ఒప్పందం చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగి బినామీ పేరుతో ఈఎస్ఐపిఎఫ్ కట్టకుండా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ కార్మికులను దగా చేస్తూ వ్యవహరిస్తున్న వ్యవహారంపై జిల్లా కలెక్టర్ వైద్య విధాన పరిషత్ డిఎం అండ్ హెచ్ ఓ విచారణ చేపట్టి ఔట్సోర్సింగ్ కార్మికులకు న్యాయం చేయాలని కార్మికులు కోరుతున్నారు

## రూ.1.21 కోట్ల గంజాయి పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

చేసి అవసరమైన వ్యక్తుల కు అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా, ముగ్గురిని పట్టుకోవడం జరిగింది. ఇట్టి పట్టుబడిన ముగ్గురు నిందితుల వద్ద నుండి 484 కిలోల గంజాయి ఒక ఆటో, రెండు సెల్ ఫోనులను స్వాధీనం చేసుకోవడం జరిగింది వీటి విలువ రూ.1.21 కోట్లు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను అదుపులోనికి తీసుకోవడం జరిగింది.

# ప్రభుత్వ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్:** ప్రభుత్వ విధులను అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని, కార్యాలయంలో సమయపాలన పాటించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, ఆర్డీఓ సి.హెచ్. మధుసూధన్ లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. జిల్లా అధికారులు ప్రజావాణి పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజావాణికి తప్పనిసరిగా హాజరు కావాలని, తమ క్రింది స్థాయి సిబ్బందిని ప్రజావాణికి పంపడం గమనించడం జరిగిందని, ఇట్టి చర్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రజావాణికి హాజరు కానీ అధికారులపై చర్యలు తప్పవని సూచించారు. జిల్లాలోని ప్రతి శాఖ తమ అంతర్గత సమావేశాలు నిర్వహించుకోవాలని, ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజాసమస్యలపై అలసత్వం వహించవద్దని, కొంత మంది అధికారులు ప్రజలను తిప్పుకోవడం గమనించామని, ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించాలని పరిష్కారం కాని పక్షంలో దానికి గల కారణాలు తెలియజేస్తూ సమాధానం అందించాలని, అనవసరంగా ప్రజలను తిప్పుకోవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. విధులకు ప్రభుత్వ సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో టీచర్లు, ఆసుపత్రిలో నర్సులు, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శిలు మొదలగు క్షేత్ర సిబ్బంది సైతం సమయపాలన పాటించేలా అధికారులు పకడ్బందీగా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే విధానాన్ని ప్రతి మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో చదివే కొంతమంది విద్యార్థులకు వివరిస్తూ సందర్శన చేయించడం జరుగుతుందని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పనిచేసే విధానాన్ని గమనించిన తర్వాత విద్యార్థులతో కలెక్టర్ లేదా ఉన్నతాధికారి భోజనం చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులు జిల్లాలోని విద్యా సంస్థల్లో మధ్యాహ్నం భోజనం చేయాలని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో సంక్షేమ హాస్టల్లో అధికారులు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని, భోజన నాణ్యతపై నివేదిక అందించాలని అన్నారు. జిల్లా అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తే క్షేత్ర స్థాయిలో భోజన నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. రామగుండం మండలం జనగామ గ్రామానికి చెందిన కావటి సాగర్ దరఖాస్తుసమర్పిస్తూ, గోదావరి నదీ జలాల ముంపు వలన వ్యవసాయ సాగుకు అనుకూలమైన భూములు కోల్పోవడం జరిగిందని, నష్టపరిహారం అందించాలని కోరగా రెవెన్యూ డివిజన్ అధికారి కి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రామగుండం మండలం గోదావరిఖని వాస్తవ్యులు అర్ణకొండ అంజయ్య కానిస్టేబుల్ గా పని చేస్తున్న తన కొడుకు మోసగించి, బెదిరించి తన వద్ద ఉన్న బంగారం, ఆస్తిని బదలాయించుకోడం జరిగిందని, న్యాయం చేయాలని కోరగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామానికి చెందిన పసుల మల్లయ్య భూమి పంపిణీ నిమిత్తం తన కుమారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తనకు తెలియకుండా భూమిని అమ్మేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ముందు చేసిన రిజిస్ట్రేషన్ రద్దుచేసి ఎనిమిది ఎకరాల భూమిని తన పేరుపై వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్మనీలో నర్సింగ్ సిబ్బందిగా పని చేయుటకు అవకాశం

- జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు
- డిసెంబర్ 15 లోగా ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు సమర్పించాలి

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -11 అక్షరం న్యూస్:** జర్మనీలో నర్సింగ్ సిబ్బందిగా పని చేయడానికి ఆసక్తి, అర్హత గల వారు తమ రెజ్యూమ్ ను డిసెంబర్ 15 లోగా tomcom.germany@gmail.com మెయిల్ ఐడీకి పంపాలని జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (TOMCOM) ద్వారా శిక్షణతో పాటు నియామకం కొరకు ప్రత్యేకకార్యక్రమం అమలు చేస్తున్నదని, జర్మనీలో ఆరోగ్య సంరక్షణ కార్మికులకు ముఖ్యంగా నర్సులకు అధిక డిమాండ్ ఉన్నందున, టామ్ కామ్ ఇప్పుడు జర్మనీలో చదువుకోవడానికి, నర్సింగ్ లో 3 సంవత్సరాల ఇంటర్నేషనల్ డిగ్రీ పొందేందుకు అవకాశం కల్పించిందని, డిగ్రీ తరువాత నెలకు రెండు నుంచి మూడు లక్షల వరకు ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో ఉద్యోగం హామీ లభిస్తుందని, 3 సంవత్సరాల పాటు నెలకు లక్ష రూపాయల స్టైఫండ్ లభిస్తుందని తెలిపారు. కనీసం 60 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించి 18 నుంచి 28 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు అర్హులని, ఎంపిక చేయబడిన అభ్యర్థులకు జర్మనీ భాషపై హైదరాబాద్ లో రెసిడెన్షియల్ శిక్షణ 6 నెలల పాటు అందించబడుతుందని తెలిపారు. ఇతర వివరాల కొరకు సెల్ నెంబర్ 6302292450 / 7901290580 నందు సంప్రదించాలని, మరిన్ని వివరాల కోసం www.tomcom.telangana.gov.in సందర్శించాలని వై. తిరుపతి రావు ఆ ప్రకటనలో తెలిపారు.

## సొంత గూటికి చేరిన ఆప్ జిల్లా అధ్యక్షుడు కొండి సతీష్

-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 11 అక్షరం న్యూస్:** పెద్దపల్లి ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు , నియోజకవర్గ ఇంచార్జ్ కొండి సతీష్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం హైదరాబాద్ లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కొండి సతీష్ కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పార్టీ లో జాయిన్ అయ్యినట్లు తెలిపారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. కొండి సతీష్ గతంలో కాంగ్రెస్ పార్టీలో ఎన్ ఎస్ యూ అధ్యక్షుడిగా, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గా, పెద్దపల్లి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ( ఎలక్టడ్), ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా పని చేశారు.

## తెప్పోత్సవం ఉత్సవాల్లో పాల్గొనవలసిందిగా మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకి ఆహ్వానం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/డిసెంబర్ 11/ అక్షరం న్యూస్ : మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ని కలిసిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారిని రమాదేవి,ఏఈ వో భవాని రామకృష్ణ, ఈ ఈ రవీంద్ర రాజు .ఈనెల 22,23 తేదీలలో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి నిర్వహించనున్న వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెప్పోత్సవం మరియు ద్వార దర్శనం ఉత్సవాల్లో పాల్గొనవలసిందిగా భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కి ఆలయ కార్యనిర్వహణాధికారులు గౌరవపూర్వకంగా ఆహ్వానం ఇవ్వటం జరిగింది.

# మెదడుకు పదను పెడితేనే సులువుగా ఉద్యోగ అవకాశాలు

- ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల వర్క్ షాప్




**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 11 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్ వారి సహకారంతో ఫ్రంట్ అండ్ డెవలప్మెంట్ ఆన్ హెచ్ టిఎంఎల్5 అండ్ సిఎస్ఎస్3 పై మూడు రోజుల వర్క్ షాప్ ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి టాస్క్ రిసోర్స్ పర్సన్ సిరి చందన విద్యార్థులకు ఫ్రంట్ అండ్ డెవలప్మెంట్ ఆన్ హెచ్టిఎంఎల్5 సిఎస్ఎస్3 అండ్ అనే అంశాలపై విద్యార్థులకు క్లుప్తంగా వివరించడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ తమ కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మార్గదర్శకంలో కార్యాచరణలో కళాశాలలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థి ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా వారిలో ఫ్రంట్ అండ్ డెవలప్మెంట్ ఆన్ హెచ్టిఎంఎల్5 అండ్ సిఎస్ఎస్3 క్షుణ్ణంగా నేర్చుకున్నట్లయితే రానున్న కాలంలో ఉద్యోగం సాధించడానికి అర్హత పొందడానికి ఈ యొక్క కార్యక్రమం దోహదపడుతుందని దాన్ని పెంపొందించడం కొరకు తమ కళాశాలలో విద్యార్థుల కొరకు సెమినార్స్ వర్క్ షాప్స్ అందిస్తున్నామని తద్వారా విద్యార్థులు ఉద్యోగ అవకాశం పొందడం కొరకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు ఈకార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ ఏవో సురేష్ రాజిరెడ్డి మరియు టాస్క్ కోఆర్డినేటర్స్ డాక్టర్ కౌసల్య కృష్ణయ్య స్వాతి మధుశేఖర్ విభాగ అధిపతులు డాక్టర్ నటరాజన్ డాక్టర్ ఆరిఫ్ ప్రభాకర్ సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం నిరుపేదలకు అందించాలి

- ఏదైనా సమస్య ఉంటే నేరుగా నన్ను సంప్రదించండి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 11 అక్షరం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని నిరుపేదలకు అందే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు ఆరోగ్య సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు సూచించారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన చేయూత పథకం కింద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఈరోజు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే సోమవారం ఉదయం ప్రారంభించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా బీపీల్ కుటుంబాలకు రూ. 10 లక్షల వరకు ఆరోగ్య భీమాను కల్పించే కార్యక్రమాన్ని పెద్దపల్లి శాసనసభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అనేది పేదలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ అన్ని ఆరోగ్య కార్యక్రమాల యొక్క ప్రధాన పథకం తెలంగాణలో "అందరికీ ఆరోగ్యం" సాధించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద డయాలసిస్ రోగులకు ఉచితంగా చికిత్స అందిస్తామని అన్నారు. మరియు 126 రకాల చికిత్సలకు ఒక సంవత్సరం కాలం ఉచితంగా మందులు అందిస్తామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం నిరుపేద కుటుంబాలకు చికిత్స కోసం సంవత్సరానికి రూ. 10 లక్షల వరకు ఆర్థిక రక్షణను అందిస్తామని పేర్కొన్నారు. మరికొద్ది రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అన్ని పథకాలను అమలు చేస్తామని విజయరమణ రావు గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ డా. రమాకాంత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్లు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# నాఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూస్ కంపెని పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్




**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 11 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నాబార్డ్ అనుబంధ సంస్థ అయినటువంటి నాఫెడ్ సంస్థ ద్వారా ఫార్మర్ ప్రొడ్యూస్ కంపెనీ లిమిటెడ్ పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతులు పెద్ద మొత్తంలో సభ్యత్వం నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ గారు, జిల్లా వ్యవసాయ అధికారి ఆది రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కే అలివేణి ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ డైరెక్టర్లు ఎర్రబాటి వెంకటేశ్వరరావు , శ్రీ ఎర్రం మల్లారెడ్డి గారు, నల్లపు సతీష్ సీఈఓ మామిడి శిరీష్ అకౌంటెంట్ ముక్కెర విష్ణువర్ధన్ గారు పాల్గొన్నారు. ఈ నెల 13వ తేదీన రాఘవాపూర్ రైతు వేదిక లో సభ్యత్వం కోసం సమావేశము నిర్వహించబ డుతుంది. దీనికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరవు తున్నారు కనుక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభ్యత్వాన్ని నమోదు చేయించుకోగలరని ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ పెద్దపల్లి సీఈఓ శిరీష్ కుమార్ కోరారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం..



- బతుకమ్మ చీరలపై తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు..
- సిరిసిల్లలో అన్ని రకాల మాఫియాలు ఉన్నాయి
- కేటీఆర్ గెలిచిన ఓడినట్టే
- కార్యకర్తలకు పిలుపునిచ్చిన కేకే మహేందర్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల బ్యూరో/డిసెంబర్,11(అక్షరం న్యూస్):** ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, సిరిసిల్ల జిల్లాలో విలీనం చేసినటువంటి గ్రామాలు మళ్లీ గ్రామపంచాయతీలుగా మార్చడానికి తన వంతు కృషి చేస్తానని సిరిసిల్లా నియోజకవర్గం ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని పద్మశాలి భవనంలో కే.కే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలు విశ్వసించారని అన్నారు. గ్రామ గ్రామాన ఏవైతే ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల పై మరింతగా ప్రచారం, అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనదేనన్నారు. ఎన్నికల్లో బూత్ లో తక్కువ శాతం ఓట్లు వచ్చాయో, ఆయా బూత్ పరిధి పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్ళాలని సూచించారు. రానున్న పంచాయితి, మున్సిపల్ ఎంపీటీసీ,జడ్పీటీసీ, ఎం.పి ఎన్నికల్లో విజయఢంకా మోగించాలని అందుకనుగునంగా కార్యకర్తలు, నాయకులు ప్రతి కాంగ్రెస్ వాది నడుమ్ బిగించాలని కోరారు. ఎన్నికల్లో కార్యకర్తలు బెదరకుండా మొక్కవోని ధైర్యంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మేము ఓడిపోలేదని ఓడిపోయి గెలిచామని, కేటీఆర్ గెలిచి ఓడిపోయారన్నారు. బీ. ఆర్.ఎస్ అధికార అంగ బలం, డబ్బు అన్ని వాడినప్పటికీ కూడా వాటిని విస్మరించి తల్లి సోనియాగాంధీ తెలంగాణలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను గడపగడపకు తీసుకెళ్లి పార్టీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేశారన్నారు. కేటీఆర్ అభివృద్ధి చేస్తే లక్ష మెజార్టీ వస్తుందని భ్రమపడ్డాడని అన్నారు. ఇటువంటి సందర్భంలో తల్లి సోనియా రుణం తీర్చుకోవాలి, బడుగు బలహీన వర్గాల బతుకు కోసం సోనియా గాంధీ ఆరు గ్యారేంటి పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 118 మందితో కొట్లాడిన సిరిసిల్ల సమానమని ఎక్కడ లేని విధంగా అధికార దుర్వినియోగం చేశారన్నారు. మాటమీద నిలబడే వ్యక్తి కేటీఆర్ కాదన్నారు. ఎన్నికల్లో మాజీ మంత్రి కేటీఆర్ తాను డబ్బు పంచనని, మద్యం పంచనని పదేపదే చెబుతుండడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు, ఈ మాటకు కేటీఆర్ కట్టుబడి ఉంటే సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ దగ్గర తాను సిద్ధంగా ఉంటానని మాజీ మంత్రికి సవాల్ ను విసిరానని గుర్తుచేశారు.. గతంలో 88 వేల మెజార్టీతో గెలుపొందిన కేటీఆర్, ఇపుడు 30 వేల తేడాతో గెలుపొందారని కాబట్టి నైతిక బాధ్యత వహిస్తూ తన పదవి నుండి వైదొలగాలని డిమాండ్ చేశారు. బతుకమ్మ చీరల్లో అవినీతి అక్రమాలు జరిగాయని అందుకే కొంతమంది వ్యాపారస్తులు కేటీఆర్ కు మద్దతు ఇచ్చారని, ఇందులో కొంతమంది మాత్రమే అభివృద్ధి చెందారన్నారు. కేసీఆర్ మాఫియా మహారాజు.. కేటీఆర్ మాఫియా యువరాజని ఎద్దేవా చేశారు. సిరిసిల్లలో ఓడిపోయిన రాష్ట్రంలో అధికారంలో ఉందని అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజాతీర్పును అభీష్ట మేరకు శిరసా వహిస్తామని, ప్రజాస్వామ్య దేశంలో ప్రాథమిక హక్కులు, పౌర హక్కులను తూచా తప్పకుండా పాటించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి అనుగుణంగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అధికార దుర్వినియోగంతో కాంగ్రెస్ కార్యకర్తలపై ఒక్కొక్కరిపై 40 కేసులు పెట్టారని వాటన్నిటిని తొలగిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో భిన్నభిప్రాయాలు అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ ఒకే కుటుంబముగా కలిసికట్టుగా పనిచేస్తామని, ప్రజా సమస్యలు మన సమస్యలుగా మనందరం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలతో పాటు మేనిఫెస్టోను ప్రజలందరి వద్దకు తీసుకెళదాం అన్నారు. రాజకీయ దళారులు కమిషన్ కు కక్కుర్తి పడి బతుకమ్మ చీరల బిల్లులు ఇప్పటికీ ఇవ్వలేదని అన్నారు. రానున్న రోజుల్లో విలీన గ్రామాలను గ్రామ పంచాయతీలో మార్చడానికి కృషి చేస్తామన్నారు.గత పదేళ్లలో నేను ఓడిపోయినప్పటికీ సిరిసిల్లలో ప్రజల సమస్యల గురించి కొట్లాడిన వ్యక్తిని, కానీ అధికారంలో ఉన్నవాళ్లు ఆరు నెలలకు ఒకసారి సిరిసిల్లకు వస్తుండేవారని అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని బతుకమ్మ చీరలు ఇవ్వరని కొంతమంది ప్రచారం చేస్తున్నారని ఇటువంటి మాటలను పట్టించుకో వద్దని అన్నారు. అనంతరం అర్బన్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ నీలి రవీందర్, దొంత దేవదాసు, గుజ్జ రమేష్, జంగా శేఖర్ రెడ్డి, కే వెంగయ్య, నీలి విజయ్ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యుడు నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ అధ్యక్షురాలు వెల్ముల స్వరూప, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు, కనిమెని చక్రధర్ రెడ్డి, గోలి వెంకటరమణ, మాజీ కౌన్సిలర్ యేల్లే లక్ష్మినారాయణ, మైనారిటీ సెల్ అధ్యక్షులు హైమత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు ను సత్కరించిన ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 11/ అక్షరం న్యూస్ :** ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ తల్లం వెంకట రావుని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ పెన్షనర్లు ఈరోజు శుభాకాంక్షలు తెలియపరిచారు. అనంతరం డాక్టర్ తెల్లం వెంకట రావు మాట్లాడుతూ మీ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కు ఒక కార్యాలయాన్ని నిర్మించుకోవడం కోసం స్థల సేకరణ చేస్తానని మరియు నిర్మాణానికి ప్రభుత్వ నిధులను తప్పనిసరిగా ఇచ్చే ఏర్పాటు చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఎస్ రాజబాబు కోశాధికారి డి కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు వై మంగయ్య, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, నాయకులు మాదిరెడ్డి రామ్మోహనరావు, టి శివ ప్రసాద్, సుబ్బయ్య చౌదరి. దుర్గాప్రసాద్, బి రాజు, ఒక్క నిమిషం వేటకాని సత్యనారాయణ, ఐ బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## సెంటర్‌లో పోసిన ధాన్యం మాయం



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-ఆరుగాలం పండించిన పంటను అమ్ముకోవడానికి సెంటర్ లో పోసిన వడ్లు మాయం చేసారంటూ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసాడు జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం పడకల్ గ్రామంలోని పరుమాల చెంద్రయ్య అనే రైతు.ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఐకెపి సెంటర్లో కోసి అమ్ముకుందామని అనుకుంటే ఆదివారం రాత్రి సుమారు 25 బస్తాలు వడ్లు గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని ఐకేపీ సెంటర్లోని అధికారులు అడిగిన నిర్లక్ష్యపు సమాధానాలు చెప్తున్నారని తమకు న్యాయం చేయాలంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని రైతు చంద్రయ్య బోరున విలపిస్తున్నాడు.



## శివాలయంలో ప్రత్యేక పుజాలు చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి డిసెంబర్ 11 అక్షరం న్యూస్:** గోదావరిఖని పవర్ హౌజ్ కాలని లొని శివాలయం లో జియం కాలనిలోని శివాలయంలో సోమవారం రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రత్యేక పుజాలు చేశారు.

రామగుండం నియోజకవర్గ ప్రజలుసుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్పోరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## ఐటిడిఏ సమావేశ మందిరంలో గిరిజన దర్బార్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 11 /అక్షరం న్యూస్:** ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ రమాదేవి ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ తో కలిసి గిరిజన దర్బార్ నిర్వహించారు.గిరిజన దర్బార్ లో యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన ఆర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు తప్పనిసరిగా అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈరోజు గిరిజన దర్బార్ లో పోడు భూముల సమస్యలు పట్టా భూములకు రైతుబంధు రుణాలు కొరకు వ్యక్తిగత సమస్యలు గిరిజన గురుకుల పాఠశాలలో సీట్ల కొరకు దరఖాస్తులు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవన భృతి పెంపొందించుకోవడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు దరఖాస్తులు చర్ల మండలం కుదునూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వీరాపురం గ్రామమునకు మంచినీరు సౌకర్యం కొరకు దరఖాస్తు సమర్పించారు.

కరకగూడెం మండలం రాగల గ్రామమునకు కరెంటు సౌకర్యం కొరకు రేగళ్ల గ్రామవాసులు దరఖాస్తు సమర్పించారు. మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి గిరిజనులకు విడతలవారీగా తప్పనిసరిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ మనమ్మ ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ ఎస్ సురేష్ బాబు డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్ ఏ పీ ఓ పవర్ మునీర్ పాషా డీఎస్ఓ ప్రభాకర్ రావు జేడియం హరికృష్ణ ఉద్యాన శాఖ అధికారి అశోక్ మేనేజర్ ఆదినారాయణ మరియు ఇతర శాఖల సిబ్బంది వరలక్ష్మి మణి కుమారి విజయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 11 :**
కార్తీకమాసం చివరి సోమవారం రోజున మండల కేంద్రంలోని ఆవల గల శ్రీ కాశి విశ్వనాథ స్వామి దేవాలయ నిర్మాణం అరవై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సర్పంచ్ పోకల శివకుమార్ ఆధ్వర్యంలో వేద పండితులు ఈదుల వాడ వినయ్ శర్మ,నంది గామ పుల్లయ్య శర్మ లు కలిసి వేద మంత్రోచ్చారణల నడుమ ఉదయం గణపతి పూజ, రుద్ర హెూమం,శివ పార్వతుల కళ్యాణ మహెూత్సవంలో పోకల శివ కుమార్ లావణ్య, వీరమల్ల రాజేశ్వర్ రాజేశ్వరి దంపతులు పూజా కార్యక్రమంలో కూర్చొని అత్యంత వైభవోపేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం శివ పార్వతుల కళ్యాణ మహెూత్స వానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాలు అందించడం జరిగింది. కార్యక్రమంలో వైశ్య సంఘం పెద్దలు కూరెల్లి పెద్ద ఉపేందర్,శ్యాం శెట్టి శంకరయ్య,పోకల కృష్ణ,బచ్చు చిరంజీవులు,కూరెల్లి చిన్న ఉపేందర్,కూరెల్లి గౌరీ శంకర్, బెల్దే నాగరాజు,కూరెల్లి వినయ్ కుమార్, దుద్దిల్ల రాజేందర్,నామాల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమ వెలకట్టలేనిది..

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.
- దుర్గ మాతా దేవాలయంలో ప్రత్యేక పుజాలు చేసి, కార్మిక వర్గానికి ధన్యవాదములు తెలిపారు.
- సింగరేణి కార్మికుని గౌరవాన్ని అసెంబ్లీ వేదికగా చాటనని అన్నారు.



**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి డిసెంబర్ 11 అక్షరం న్యూస్:** కార్మికుల శ్రమను గుర్తించాలని అసెంబ్లీకి సింగరేణి దుస్తులతో వెళ్ళా...అత్యధిక మెజారిటీతో గెలిపించిన కార్మికులకు శిరస్సు వంచి నమస్సుమాంజలులు తెలియజేస్తున్నని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. సోమవారం సంఘటిత అసంఘటిత కార్మిక విభాగం పెద్దపల్లి జిల్లా కన్వీనర్ పెంచాలా తిరుపతి ఆధ్వర్యం లో గోదావరిఖని సింగరేణి ఓసి5 గనిపై సీనియర్ నాయకుడు జనగామ శ్రీనివాస్ గౌడ్,అరగంటి క్రిష్ణ అధ్యక్షతన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం కార్మికులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కార్మికులకు ఎలాంటి ఆపద వచ్చిన మీ ఇంటి బిడ్డగా ఆదుకుంటా అండగా నిలబడతాని అన్నారు.

సింగరేణిలో అవినీతికి తావు లేకుండా ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. అధికారులు కూడా ఈ ప్రాంత అభివృద్ధి, సంక్షేమం ఉత్పత్తిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటానని,గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో జరుగుతున్న అరాచకాలు, సింగరేణి ఉద్యోగుల భద్రతపై ప్రత్యేకంగా మహిళ కార్మికులకు ప్రత్యేక వసతులు కల్పిస్తానని అవినీతికి తావులేని పరిపాలన అందించేందుకు పోరాటాలకు కూడా వెనుకాడనని కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని అందుకు అధికారులు సహకరించాలని సూచించారు.కార్మికులకు ఎలాంటి కష్టం రాకుండా ఎలాంటి సమస్య ఎదురైనా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని క్యాంపు కార్యాలయం ప్రారంభానికి ఈ ప్రాంత ప్రజలందరిని పిలుస్తానని సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ప్రజా దర్బార్ కూడా ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అఖండ మెజారిటీ అందించిన కార్మికరణలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్పోరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణిలో కార్మిక వర్గం కోసం పుట్టిందే ఏఐటియుసి

## 80 ఏళ్ల చరిత్రలో ఎన్నో పోరాటాలు.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 11/అక్షరం న్యూస్:** సింగరేణి లో ప్రభుత్వంతో,యజమాన్యంతో పోరాడుతూ కార్మిక వర్గ పక్షపాతిగా ఎనబై ఏండ్ల చరిత్ర లో ఎన్నో ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి నిరంతరాయంగా కొనసాగుతున్న సంఘం శ్రామికుల కోసమే పుట్టిన యూనియన్ ఏఐటీయూసి అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,కేంద్ర కార్యదర్శి కే.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. సోమవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని సిఎస్పి














వన్,జిడికె వన్ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లలో వారు పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఉన్న గుర్తింపు సంఘం ట్రేడ్ యూనియన్ గా విఫలమైందని వారు విమర్శించారు. అందువల్ల సింగరేణి లో క్లరికల్,ట్రేడ్స్ మెన్ ఖాళీలు భర్తీ కాకుండా వందలాదిగా మిగిలిపోయాయని వారు ఆరోపించారు.సింగరేణిలో విద్యావంతులైన యువ కార్మికులచే అంతర్గత ఖాళీలు నింపే విధంగా గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి గెలిస్తే కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు.అవినీతి మయమైన సింగరేణిలో ప్రక్షాళన జరిగే విధంగా ఏఐటియుసి పోరాడుతుందని వారు తెలిపారు.సింగరేణి లో కారుణ్య నియామకాల ద్వారా భర్తీ ఐన మహిళా ఉద్యోగులతో కఠిన శ్రమ చేయించడాన్ని అరికడుతామని వారికోసం గనులు, డిపార్ట్మెంట్లపై ప్రత్యేక సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపడతామని, కోల్ ఇండియాలో లాగా ఇన్కమ్ టాక్స్ కంపెనీ చెల్లించే విధంగా కృషి చేస్తామని, అలాగే సొంత ఇంటి పథకం కోసం మారు పేర్ల మార్పు కోసం చిత్తశుద్ధితో పని చేస్తామని గని కార్మికులకు వారు గ్యారెంటీ ఇచ్చారు. ఇంకా ఈ సమావేశాల్లో నాయకులు బోగ సతీష్ బాబు,గండి ప్రసాద్,కన్నం లక్ష్మి నారాయణ,గౌతం గోవర్ధన్,మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి,పెరుమాండ్ల రమేష్ గౌడ్,జగదీష్, డి సాయన్న,బండి మల్లేశ్,బి.సమ్మయ్య,చెరుకు శ్రీనివాస్,జంగ శ్రీనివాస్ పి.రంజిత్ కుమార్, రామగిరి అంకుల్,కె.మురళి,రాజమౌళి, విక్రం, వినయ్,పడాల కనకరాజు,బూడిద మల్లేశ్,బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా గేట్ మీటింగ్ అనంతరం జిడికే వన్ ఇంక్లయిన్ కు చెందిన వంద మంది కార్మికులు ఏఐటియుసి లో చేరగా,వారికి సీతారామయ్య కండువాలు కప్పి ఆహ్వానించారు.

# ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 11/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ కా ర్యాలయంలో సోమవారం నియోజకవర్గం లో పనిచేసే అన్ని శాఖల అధికారులతో ఎ మ్మెల్యే మదన్ మోహన్ తొలిసమీక్ష సమా వేశంనిర్వహించారు ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ వివిధ శాఖలకు చెందిన అ ధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు . ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివా సులు ఎస్సైగణేష్ తో



పాటు వివిధ మండ లాల ఎస్సైలు ఎంపీడీవోలు సంబంధిత శా ఖ అధికారులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ బిఆర్ఎస్ ఎంపిపి పై అవిశ్వాసం



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:** బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లాలో రాజకీయ సమీకరణాలు ఎప్పటికప్పుడు మారుతున్నాయి.ప్రభుత్వం ఏర్పడి వారం కాకముందే బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధుల ఎదురుగాలి మొదలయింది. వెల్గటూర్ మండలం ఎంపిపి కూన మల్ల లక్ష్మీ పై అవిశ్వాసం పెట్టేందుకు మండలంలోని 10 మంది ఎంపిటిసిలు అవిశ్వాసానికి మొగ్గుచూపుతూ సోమవారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేశారు.గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల అభివృద్ధి నిధుల విడుదలలో జాప్యం చేసిందని ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఎంపిపి పదవి కేటాయిస్తే ఉమ్మడి మండలం అభివృద్ధి చెందే అవకాశం ఉందని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో స్థానిక సంస్థలకు ప్రాతినిధ్యం వహించిన సర్పంచులు, ఎంపిటిసిలు నిధులు లేక ఆత్మహత్యలు చేసుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని ఎంపిటిసిలు వెల్లడించారు.

## నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా

**- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా**

**- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే: మదన్ మోహన్ రావు**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 11/అక్షరంన్యూస్:** ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజ లకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సేవ కుడిగా పనిచేస్తానని నియోజకవర్గాన్ని అ న్ని రంగాల్లో అభివృద్ధి చేసితనకు భారీ మె జారిటీతో గెలిపించిన ప్రజల రుణాన్ని తీ ర్చుకుంటానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది అసెం బ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఎల్లారెడ్డికి తొలిసారిగా వచ్చిన ఆయనకు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమా నులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.తనకుఓటువేసి అత్య ధిక మెజార్టీతో గెలిపించిన ఎల్లారెడ్డి నియో జకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలుతెలిపారు ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అ ధికారంలో ఉన్నందున నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు.నూతనంగా ఏర్పడి న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అందుకే ప్రజాస్వామ్య ప్రభుత్వానికి నాంది పలికిన మరుసటిరోజే.ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలలో రెండు గ్యారెంటీ పథకాలను ప్రారంభించారని మి గతా నాలుగు పథకాలను కూడా ఇచ్చిన మాట ప్రకారం100 రోజుల లోపు అమలు చేస్తామని అన్నారు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బ స్సులో ఉచిత ప్రయాణం పేద ప్రజలకు రా జీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 10 లక్షల పథ కాలను అమలు చేశామని అన్నారు అర్హు లైన ప్రతి ఒక్కరికి రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వం10 లక్షల వరకు వైద్య సాయం కార్పొరేట్ స్థాయిలో పేదలకు అందించడం జరుగుతుందని వెల్లడించారు.ఎల్లారెడ్డి ని యోజకవర్గంలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని మండలాల వారీగా అధి కారులతో సమీక్ష నిర్వహించి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ప్ర తి మండలానికి సమస్యల పరిష్కారానికై హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేస్తానని అ న్నారు.

# గోదావరికి మహా హారతి ఇచ్చిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు



**- గోదావరి తల్లి ఆశీర్వాదంతో రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖ:సంతోషలతో ఉండాలి**

**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి డిసెంబర్ 11 అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జరిగిన గోదావరి మహా హారతి కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మనాలి రాజ్ ఠాకూర్ దంపతులు గోదావరి మహా హారతి కార్యక్రమంలో పాల్గొని గోదావరికి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ గోదావరి తల్లి ఆశీర్వాదాలతో రామగుండం నియోజక వర్గ ప్రజలు సుఖ:సంతోషలతో ఉండాలని,గోదావరి తల్లికి హారతులు ఇస్తు ముక్కోటి దేవతలను కోరుకున్న మొక్కులు నిజం కావాలని కోరారు. రామగుండం అభివృద్ధి కోసం నాకు శక్తిని ఇవ్వాలని, దేవదాయశాఖ మంత్రితో మాట్లాడి మీ సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.అనంతరం రాజ్ ఠాకూర్ దంపతులను సన్మానించారు.అంతకు ముందు వేద మంత్రాలతో రాజ్ ఠాకూర్ దంపతులకు స్వాగతం పలికారు.





# సింగరేణి ఎన్నికలలో సర్కారు కార్మిక సంఘాలను నమ్మవద్దు



**- ఏఐటియుసినే కార్మికుల గుర్తింపు సంఘంగా ఎన్నుకోవాలి**

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు11, (అక్షరం న్యూస్) :** సింగరేణి ప్రభుత్వ బొగ్గురంగ సంస్థలో ఈనెల 27న జరిగే కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలలో గతంలో ఇంకా ప్రస్తుతం ఉన్న సర్కారు కార్మిక సంఘాలను అసలు నమ్మవద్దని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు.ఆ క్రమంలో చూస్తే.. సింగరేణి కాలరీస్లోని మందమర్రి డివిజన్ పరిధిలో గల రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కేమెగా ఓసిపిలో సోమవారం ఏఐటీయూసీ ద్వార సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా ఏఐటీయూసీ డిప్యూటి ప్రధాన కార్య దర్శి వీరభద్రయ్య,కేంద్ర కార్యదర్శి ఎండీ.అక్బర్ అలీ, బ్రాంచ్ కార్య దర్శి ఏ.ఆంజనేయులు కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు.అయితే సింగరేణిలో డిసెంబర్ 27న యూనియన్ ఎన్నికలు జరుగుతున్నా తరుణంలో ఎన్నడూ గనుల మీదకు రాని ఆ కార్మిక సంఘాలు కార్మికుల ముందుకు వచ్చి చాలా హామీలు ఇచ్చి అన్నీ తామే చేసినట్టు ప్రచారం చేస్తాయని ఆ మాటలు నమ్మి కార్మికులు మోసపోవద్దని తెలిపారు.అలాగే గత 5 సంవత్సరాల నుంచి సంస్థలో జరిగిన కష్ట నష్టాలూ గుర్తుంచుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవలని గెలిచినా ఓడినా ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాడిన ఏఐటీయూసీని ఆదరించాలని పేర్కొన్నారు.దాంతో సర్కారు సంఘాలను నమ్మి మోసపోవద్దని 10ఏండ్లు రాష్ట్ర అధికారంలో ఉన్నా కూడా ఏమి చేయలేని టీబీజీకేఎస్ అలాగే గతంలో ఐఎన్టియుసిలు కార్మికులను ఎలా వేధించారొ గుర్తుంచుకోవాలని వెల్లడించారు.రానున్నా రోజులలో ప్రస్తుతం మనం గెలిపించుకున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను సాధించుకోవాలని సింగరేణి కర్మికులకు ఇప్పటి వరకూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సాధించిన లాభాల బోనస్,లాభాల వాటా,వేజ్బోర్డు హక్కులు,ఎరియర్స్,రఘునాథ్ రెడ్డి అవార్డు,వారసత్వ ఉద్యోగాలు ఇకముందు సాదించుకోవలసిన స్వంత ఇంటి పథకం,పెర్క్స్ పై ఇన్కమ్ ట్యాక్స్,కొత్త గనులు,ప్రవేటికరణకు వ్యతిరేకంగా పోరాటాలు,విద్యా,వైద్యం, కార్మికుల సంక్షేమానికి సంభందించిన హక్కులు కాంట్రాక్టు కార్మికుల హక్కులు ఉన్నాయన్నారు.వాటన్నిటినీ సాదించు కోవాలంటే చరిత్ర,అనుభవం కలిగిన ఏఐటీయూసీ తోనే సాధ్యమని ప్రకటించారు. అనంతరం100 మంది కార్మికులు మహిళా ఉద్యోగులు వాళ్ల యొక్క యూనియన్ లో చేరారు.ఆ నేపథ్యంలో సంబంధిత కార్మికులకు కండువాలు కప్పి యూనియన్లోకి ఆహ్వానించారు. ఆ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు ఇప్పకాయల లింగయ్య,సహాయ కార్యదర్శి సురమల్ల వినయ్ కుమార్,పిట్ కార్యదర్శులు సంపత్ కుమార్,హరి రామ కృష్ణ,కమిటీ సభ్యులు రామకృష్ణ,పుష్రాజ్,వెంకటేశ్వర రెడీ,రమేశ్, ముకుంద రెడ్డి సివిల్ కార్య దర్శి,హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఆకునూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు.



**కరీంనగర్/సైదాపూర్,డిసెంబర్11(అక్షరం న్యూస్):**మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు సంజన, ప్రగతి,రాహుల్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి వ్యాయామ ఉపాధ్యాయుడు భక్తు రాజ్ కుమార్ తెలిపారు.డిసెంబర్ 13 నుండి 15 వరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.అష్ట స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి వ్యాయామ ఉపాధ్యాయుడు భక్తు రాజకుమార్ ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో రాణించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బైరి సుధాకర్,రవీందర్ రెడ్డి,గోదారి సమ్మయ్య, కోట సమ్మయ్య ,విజయ్ కుమార్ ,శాంత కుమార్ సింగ్ అంబికా రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గంలో 100 పడకల సర్కార్ దావాఖనా కావాలే

- ప్రెష్మీట్ లో జేఏసి నాయకులు కంచరి బ్రహ్మం



**మెదక్ బ్యూరో అల్లాదుర్గం డిసెంబర్ 11(అక్షరం న్యూస్):** అల్లాదుర్గం మండల కేంద్రంలో వంద పడకల సర్కార్ దావకాన ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకులు కంచరి బ్రహ్మం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన నిన్న నూతనంగా పాలకులు కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఆరోగ్య శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ రాజనర్సింహ గారు వట్టుపల్లి మండలానికి 50 పడకల ప్రభుత్వాసుపత్రిని ఏర్పాటు చేస్తాం. అని నెల రోజుల్లో పనులు ప్రారంభిస్తాం అన్నారు. ఈ విషయాన్ని స్వాగతిస్తున్నాం. వారికి ధన్యవాదాలు తెలియజేస్తూనే తప్పకుండా అల్లాదుర్గ%శీ% మండల కేంద్రంగా కూడా100 పడకల ప్రభుత్వాసుపత్రిని ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అల్లాదుర్గం నాలుగు మండలాలకు సర్కిల్ కేంద్రంగా ఉంది మరియు అతిపెద్ద చౌరస్తా కలిగి ఉండి వందల వేల సంఖ్యలో రద్దీగా ఉంటుంది. అంతే కాకుండా భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కూడా పుష్కలంగా ఉన్నది. ఈ ప్రాంత ప్రజలు అనగా అల్లాదుర్గం, టెక్మాల్, రేగోడ్, పెద్ద శంకరంపేట పేద ప్రజలు అత్యవసర వైద్య సేవలకు దూర ప్రాంతాలైన సంగారెడ్డి, మెదక్, హైదరాబాద్ వెళ్ళవలసి వస్తుంది. మరియు ప్రైవేట్ ఆస్పత్రిలో ఖర్చు చేసుకుని నష్టపోతున్నారు, ఓక్కోసారి ప్రాణాలు కోల్పోతున్నారు. అంతే కాకుండా గత కాంగ్రెస్ ప్రభుత్వం లో అనేక అభివృద్ధి పనులు అనగా వ్యవసాయ మార్కెట్ కమిటీ, 133 కెవి సబ్ స్టేషన్, మోడల్ స్కూల్ వట్టుపల్లికి తరలిపోయిన సంగతి గుర్తు చేశారు. కావున కాంగ్రెస్ మండల నాయకులు కూడా పట్టించుకోవాలని, ఇక్కడ కూడా 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి న్యాయం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో విస్లావత్ గోపాల్, వీర్ సంగప్ప,వీరేశం,వినోద్, రేగోడు మండలం నుండి నెహ్రూ నాయక్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నంను కలిసిన అంబేద్కర్ సంఘం నాయకులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 11 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను సోమవారం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం నాయకులు కలిశారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ఆధ్వర్యంలో నాయకులు పుష్పగుచ్ఛం తో పొన్నంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే 6 గ్యారంటీల్లో రెండిటిని అమలు చేశారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ 10 లక్షలు పెంచడం పట్ల నిరుపేదలకు లబ్ది చేకూరాలని, కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు సమన్యాయం చేకూర్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు మాడుగుల సంపత్ కుమార్, శ్రీపతి సంపత్ కుమార్, మందసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి బడి బయట పిల్లల సర్వే



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 11(అక్షరం న్యూస్):** సమగ్ర శిక్ష అభియాన్ ఆదేశానుసారం ఈ నెల 11 నుండి జనవరి 10 వరకు మండలంలో బడి బయట విద్యార్థుల గుర్తింపునకు విద్యాశాఖ సర్వే నిర్వహించనున్నట్లు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మాడుగుల హిమాసాగర్ తెలిపారు. ఈ సర్వేలో భాగంగా మండలంలోని ముత్తారం గ్రామంలో ఇంటింటికి తిరిగి పాఠశాలలకు రాని విద్యార్థుల వివరాలు సేకరించనున్నట్లు పేర్కొన్నారు. 6 నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న బాల బాలికలందరూ ఆయా పాఠశాలల్లో పేర్లు నమోదై విద్యనభ్యసిస్తూ ఉండాలని, లేనిచో వారిని బడి బయట విద్యార్థులుగా అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్స్ గా ప్రబంధ పోర్టల్ లో నమోదు చేసున్నట్లు తెలిపారు. బడి బయట విద్యార్థులను గుర్తించాక వారికి వయసుకు తగిన తరగతిలో ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రియదర్శిని, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధుడి అదృశ్యం



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 11 (అక్షరం న్యూస్):** హనుమ కొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొప్పూరు గ్రామానికి చెందిన వృద్ధుడు అదృశ్యమైనట్లు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. మండలంలోని కొప్పూరు గ్రామానికి చెందిన కొమ్ముల గౌశయ్య (75) గత నెల 28 న వరంగల్ పెళ్లికి వెళ్లి కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గౌషయ్యకు కొంతకాలం గా మతిస్థిమితం కోల్పోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తొమ్మిది రోజులు దాటినప్పటికీ తిరిగి ఇంటికి రాకపోవడంతో అతని కుమారుడు కొమ్ముల అనిల్ కుమార్ ఈనెల 6 న మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ఆచూకీ తెలిసినవారు కొమ్ముల అనిల్ కుమార్ సెల్ 9989769781 నంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్.**
**- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్.**







**నాగర్ కర్నూల్ డిసెంబర్ 11(అక్షరం న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితా సవరణ-2024లో భాగంగా జిల్లాల్లో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ 2024లో భాగంగా ఆయా జిల్లాలలో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను ఫారం 6 ద్వారా దరఖాస్తులు తీసుకోవాలని తెలిపారు. సవరణలు, మార్పుల కొరకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, మరణించిన వారి వివరాలు తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు జారీచేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ స్థాయి అధికారులతో ప్రతి ఇంటికి వెళ్లి దరఖాస్తులు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రాల ప్రదేశాల మార్పులు, వివాదాలతో కూడిన సమస్యాత్మక కేంద్రాల వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు. ఓటరు జాబితా రూపొందించడంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి సలహాలు సూచనలు తీసుకోవాలని, 1500 మంది ఓటర్ల సంఖ్య దాటినచోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనల నివేదిక అందించాలని తెలిపారు. నాగర్ కర్నూల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, ఆర్డీఓలు వెంకట్ రెడ్డి, గోపి రామ్ , కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాలకు పూర్వవైభవం తీసుకురావాలి

**- యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి.**
**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.**
**- అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి..**





**హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 11, అక్షరం న్యూస్:** పరకాల నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించేందుకు సోమవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతమునకు పూర్వ వైభవం తెచ్చేందుకు అందరూ వారి వారి శాఖల పరంగా సహకారం అందించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి యువత ద్వారానే సాధ్యమని యువతకు తగు శిక్షణ ఇచ్చి శిక్షణా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి తగిన సలహాలు అవసరమైన చర్యలు తీసుకోవడానికి సూచనలు ఇవ్వవలసినదిగా అధికారులను కోరారు. యువత ఉద్యోగ ఉపాధి రంగాలు రాణించగలిగితే వారి కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. పోలీసు శాఖ నుండి ప్రతి గ్రామానికి 10 మంది యువకులను ఎంపిక చేసి మండలానికి కనీసం100 మంది యువకులను గుర్తించి వారికి తగిన శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి రంగాల్లో రాణించేలా చర్యలు చేపట్టేందుకు తగిన విధివిధానాలను ఖరారు చేయాలని ఆయన అధికారులను కోరారు. ప్రతి డిపార్ట్మెంటు వారి వారి శాఖలకు సంబంధించిన మెరుగైన ప్రణాళికతో చర్చించి నిర్ణయాలు తీసుకునేందుకు జిల్లా అధికారులతో మరోసారి తిరిగి డిసెంబర్ 21వ తేదీన సమావేశం నిర్వహించాలని ఆ సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరయ్యేలా వారికి సమాచారం ఇచ్చి మెరుగైన ప్రణాళికతో నివేదికలను తీసుకొని రావలసినదిగా అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పరకాల నియోజకవర్గ పరిధిలోని పోలీసు, ఇతర అధికారులు పాల్గొన్నారు. సమావేశానంతరం అధికారులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



